## ప్రజాసమస్యల పరిష్కారానికే 'పల్లెనిద్ర'

◆ మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి



గ్రామస్తులతో మాట్లాడుతున్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

గోపాల్‌పేట, నవంబర్ 3: గ్రామాల్లోని సమస్యలు క్షేత్ర స్థాయిలో నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకే వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నియోజకవర్గంలో పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని సింగిరెడ్డి వాసంతి పేర్కొన్నారు. బుధవారం ఆమె కూతురు తేజస్విణి, పార్టీ నాయకులతో కలసి రేవల్లి మండలంలోని గౌరి దేవిపల్లిలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఆమెకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం ఆమె గ్రామంలో ఇంటింటికీ తిరిగి గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరిస్తూ, వారి సమస్యలు నేరుగా తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ, అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ సర్కార్‌ను మరో మారు అధికారంలోకి తీసుకు రావాలని, వనపర్తి జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి గ్రామంలోనే బస చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సేనాపతి, వైస్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, జెడ్పీటీసీ భీమయ్య, సింగిల్ విండో చైర్మన్ రఘుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వృత్తి అత్యంత కఠినమైనది

వనపర్తి టౌన్, నవంబర్ 3: పోలీస్ వృత్తి అత్యంత కఠినమైనదని ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి ఉలేన్ జాకెట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చలి, ఎండ, వాన లెక్కచేయకుండా రాత్రి, పగలు అన్ని వాతావరణ పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అప్పలనాయుడు, ఇన్‌చార్జి సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర సాధన పరీక్ష విజయవంతం

వనపర్తి టౌన్, నవంబర్ 3: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర సాధన పరీక్ష విజయవంతమైంది. 3,6,9 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపిక చేయబడిన పాఠశాలల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 423 పాఠశాలల్లో 10,300 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. బీఈడీ, డీఈడీ, ఆయా మండలాల్లో 467 మంది ఇంటర్ విద్యార్థులతో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ఫలితాలు త్వరలో వెల్లడికానున్నాయి. పరీక్షా కేంద్రాలను మండలాలవారీగా నోడల్ అధికారులు పర్యవేక్షించారు. ఫలితాల తోనే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు వెల్లడికానున్నాయి.

## వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి, నవంబర్ 3: విద్యుత్ వినియోగంపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని డివిజనల్ ఇంజినీర్ నరేంద్రకుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని డివిజనల్ విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినియోగదారుల దినోత్సవం కార్యక్రమంలో విద్యుత్ అధికారులు పాల్గొని వినియోగదారుల సమస్యలు పరిష్కరించారు. మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన విద్యుత్ వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకొని, అప్పటికప్పుడు పరిష్కారమయ్యే వాటిని పరిష్కరించారు.

# సజావుగా ఎన్నికలు నిర్వహించాలి

◆ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
◆ నిబంధనలు ఉల్లంఘించిన 11మందిపై కేసులు
◆ ఎస్పీ రక్షితా మూర్తి ◆ విడుదలైన నోటిఫికేషన్





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షిత కె.మూర్తి

వనపర్తి టౌన్, నవంబర్ 3 : జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షితా మూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైందని ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, 13న స్క్రూటినీ, 15న విత్‌డ్రాలు ఉంటాయన్నారు. నవంబర్ 30న ఎన్నికల పోలింగ్ నిర్వహణ, డిసెంబర్ 3న కౌంటింగ్ ఉంటాయన్నారు. జిల్లాలో మొత్తం 296 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , మొత్తం 2,65,622 ఓటుహక్కు ఉండగా అందులో మహిళలు 1,32,644, పురుషులు 1,32.971, ఇతరులు 7మంది ఉన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల అధికారులుగా 17మందిని కేటాయించామన్నారు. జాతీయ పార్టీలు 6, ప్రాంతీయ పార్టీలు 4తోపాటు ఇతర పార్టీలు, ఇండిపెండెంట్‌లకు గుర్తులను కేటాయిస్తామని తెలిపారు. కొత్త ఓటర్లకు నమోదు ప్రక్రియ జరుగుతుందని అందరికీ ఓటర్ ఐడీ కార్డులను త్వరలో పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు జాతీయ బ్యాంకుల్లో ఖాతాను తెరిచి రూ.40లక్షల పరిమితి వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని, అభ్యర్థులు రూ.10వేల డిపాజిట్ చేయాలని, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులైతే కుల ధ్రువీకరణ పత్రంతో రూ.5వేల డిపాజిట్‌తో నామినేషన్ వేయాలని సూచించారు. 100 మీటర్ల దూరంలో వాహనాలు ఆపాలని, అభ్యర్థులకు 3 వాహనాలకు అనుమతి ఉంటుందని, అభ్యర్థితో పాటు నలుగురికి ఎన్నికల కార్యాలయంలోకి అనుమతి ఉంటుందన్నారు. విత్‌డ్రాకు అభ్యర్థి కానీ, అభ్యర్థి సూచించిన వ్యక్తితో కానీ విత్‌డ్రా చేసుకునే వీలుందన్నారు. పటిష్టమైన భద్రత కోసం ఇప్పటికే పారామిలీటరీ కంపెనీలు వచ్చాయని, మహారాష్ట్ర, కర్నాటక నుంచి మరో 5 కంపెనీలు రానున్నాయన్నారు. ఇప్పటి వరకు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన 11మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రూ.కోటి12లక్షలకు పైగా నగదు పట్టుబడగా, రూ.78లక్షలు తిరిగి అందజేశామని, రూ.10లక్షలకన్నా ఎక్కువ పట్టుబడితే ఇన్‌కాంట్యాక్స్ చూపించాలని సూచించారు. ఎక్కడైనా ఓటరును ప్రలోభపెట్టే ఘటనలు జరిగితే సీ-విజిల్, టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఒకేరోజు ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్ వస్తే మర్రికుంట వద్దనే ర్యాలీలు, వాహనాలను నిలుపుదల చేస్తామని, అందుకు ఎన్నికల అభ్యర్థులు సహకరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, అధికారులు ఉన్నారు.

### ప్రతిఅంశాన్ని పరిశీలించాలి

వనపర్తి, నవంబర్ 15: ఎన్నికలను ప్రభావితం చేసే ఎలాంటి అనుమానాస్పద అంశమేదైనా తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు, పౌరులకు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాజేందర్‌సింగ్ సూచించారు. శుక్రవారం ఐడీవోసీ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నంద లాల్‌పవార్, ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి, రిటర్నింగ్ అధికారి తిరుపతి రావుతో కలిసి ఎస్ఎస్‌టీ, ఫ్లయింగ్ స్క్వాడ్, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఆయా టీంల వారీగా చేపట్టిన తనిఖీలు, సీజ్ చేసిన మొత్తం, రిలీజ్ చేసిన మొత్తం ఎదురైన సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వీలియన్ బృందాలు తనిఖీలు చేసేటప్పుడు నియమావళి పాటించాలని, పండుగల సమయంలో అనవసరంగా ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు. రోజువారీ రిపోర్టులు నిర్ణీత ప్రొఫార్మాలో పూరించి పంపించాలని తెలియజేశారు. నియోజకవర్గంలో ఎక్కడైనా ఎన్నికల ప్రభావిత అంశం ప్రజల దృష్టికి వస్తే తన మొబైల్ నెంబర్ 8520012872కు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు సూచించారు. ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 4ఎస్ఎస్‌టీ బృందాలు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనందున తనిఖీలు మరింత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో పద్మావతి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్‌టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో రూ.4.12 లక్షలు పట్టివేత



పట్టుబడ్డ డబ్బుతో ఎస్సై జగదీశ్వర్

పెబ్బేరు, నవంబర్ 3: పెబ్బేరు పట్టణంలో శుక్రవారం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో రూ.4.12 లక్షలు పట్టుబడ్డాయి. పెబ్బేరు నుంచి గద్వాలకు ఆర్టీసీ బస్సులో గఫార్ అనే వ్యక్తి ఈ డబ్బును తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు. గద్వాలకు చెందిన గఫార్ చక్కెర వ్యాపారం చేస్తుంటాడని, ఇందుకు సంబంధించిన డబ్బుగా ఆయన చెబుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. నోడల్ అధికారి సమక్షంలో ఆధారాలు అందజేస్తే తిరిగి ఇచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు డబ్బును స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# నవాబ్‌పేట పీఎస్‌లో ఏసీబీ దాడులు

◆ ఎస్సై అవినీతి ఆరోపణలపై విచారణ
◆ భూతగాదా కేసు నుంచి తప్పించేందుకు రూ.2 లక్షల ఒప్పందం
◆ మల్కాపూర్ వాసి ఫిర్యాదుతో రంగంలోకి ఏసీబీ
◆ ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్

నవాబ్‌పేట, నవంబర్ 3 : భూమికి సంబంధించిన కేసులో ఉన్న నిందితులను తప్పించేందుకు డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం అందడంతో నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్ కథనం మేరకు.. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఒక భూతగాదాలో తొమ్మిది మందిపై కేసు నమోదైంది. కాగా, వారిలో ఐదుగురిపై కేసు తొలగించాలని మల్కాపూర్‌కు చెందిన గజ్జి శేఖర్ ఎస్సై పురుషోత్తంను ఆశ్రయించాడు ఇందుకుగానూ ఎస్సై రూ.5 లక్షలు డిమాండ్ చేయగా.. రూ.2 లక్షలు ఇచ్చేందుకు శేఖర్ ఒప్పందం చేసుకున్నాడు. మొదటి విడుతగా శుక్రవారం రూ.లక్ష ఇస్తున్నానని, ఎస్సైని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవాలని శేఖర్ ఏసీబీ అధికారులను సమాచారం అందించాడు ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు ఏసీబీ బృందం నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఎస్సై పురుషోత్తంను అదుపులోకి తీసుకొని విచారించగా అతడి వద్ద డబ్బులు దొరకలేదు. కాగా, శేఖర్ ఫిర్యాదు మేరకు ఎస్సై పురుషోత్తంపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. శేఖర్ ఇచ్చిన ఆధారాలు పరిశీలించిన తర్వాత ఎస్సైపై ఎలాంటి చర్యలు ఉంటాయనేది వివరిస్తామన్నారు. ఆధారాలు లభించకపోతే ఎలాంటి చర్యలు ఉండవన్నారు.

### పోలీస్‌స్టేషన్ ఆవరణలో హైడ్రామా..

నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు హైడ్రామా నెలకొన్నది. ఎస్సై పురుషోత్తంపై ఏసీబీ అధికారులు దాడులు చేసి డబ్బులు స్వాధీనం చేసుకున్నారనే విషయం సంచలనంగా మారింది. దీంతో మీడియా సభ్యులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్ పరిసరాలకు చేరుకొని ఆరా తీశారు. ఎస్సైని త్వరలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తారంటూ పుకార్లు వినిపించాయి. తీరా ఏసీబీ డీఎస్పీ ప్రెస్‌మీట్ ఇందుకు భిన్నంగా ఉన్నది. ఏదేమైనా నవాబ్‌పేట ఎస్సై అవినీతి ఆరోపణలపై ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**BUSINESS OFFER**

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**KIDNY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**ప్లాటు అమ్మబడును**

భగీరథ కాలనీ రోడ్ నెంబర్ 7/B, తూర్పు ఫేసింగ్ కల్గిన 200 గజముల ప్లాటు అమ్మకమునకు కలదు. కాంపౌండ్ వాల్ కట్టి, గేటు పెట్టబడి ఉంది.
* క్లియర్ టైటిల్ * స్పాట్ రిజిస్ట్రేషన్
సంప్రదించాల్సిన ఫోన్ నెం.
6301465612
No brokers please, genuine parties may contact.

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794